www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 12 సెప్టెంబర్ 2024
5
వైఎస్ఆర్

అద్దె చెల్లించిన వారికి రసీదులు ఇవ్వండి

ప్రజాశక్తి-కడప అర్బన్ : కడప రైతుబజార్లో ఆరు నెలలుగా బాడుగలు కడుతున్నారని వారికి మార్కెటింగ్ శాఖ అధికారులు రసీదులు ఇవ్వకుండా బాడుగలు వసూలు చేస్తున్నారని ఎపిరైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరిరెడ్డి తెలిపారు. బుధవారం రైతు సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిరాణా షాపులు, ఎర్రగడ్డలు బంగాళదుంపలు, కూరగాయలు అమ్మే వారికి రైతు బజార్లో దాదాపు 40 రూములకు గాను రూముకు రూ.3500 నుంచి రూ.6000 వరకు ప్రతి నెల రూ.రెండు లక్షల వరకు బాడుగలు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. వారికి రసీదులు ఇవ్వలేదని తెలిపారు. నగదు రూపంలో కాకుండా బ్యాంక్ అకౌంట్లో బాడుగలు చెల్లించి రసీదు మార్కెటింగ్ శాఖ అధికారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. బాడుగలు చెల్లించిన వారికి రసీదులు ఇవ్వకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య పాల్గొన్నారు.

'అన్నదాత సుఖీభవ'కు మోక్షమెప్పుడో!

- 4,16,207 మంది రైతుల సుదీర్ఘ నిరీక్షణ
- ఖరీఫ్ ముగిసినా పట్టని కూటమి సర్కారు
- వైసిపి హయాంలో ఉమ్మడి జిల్లాకు రూ.312.63 కోట్లు విడుదల

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

అన్నదాత సుఖీభవ పథకం అమలుకు మోక్షమెప్పుడో తెలియడం లేదు. రాష్ట్రంలో ఎన్‌డిఎ సర్కారు అధికారంలోకి వచ్చిన అనంతరం రైతు సంక్షేమాన్ని విస్మరించింది. రాష్ట్ర ఎన్నికల చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ సర్కారు బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన స్థానంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలకు అవకాశమిచ్చింది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ప్రతి రైతుకూ రూ.20 వేల చొప్పున అందిస్తామని హామీనిచ్చింది. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ రైతుభరోసా పథకానికి పేరు మార్చడం మినహా ఎటువంటి పురోగతి లేకపోవడం రైతుల్లో నిరుత్సాహం వ్యక్తమవుతోంది. వైసిపి సర్కారుతో ఎన్‌డిఎ సర్కారు సంక్షేమాన్ని పోల్చి చూసుకుంటున్న నేపథ్యం కనిపిస్తోంది.

కడప జిల్లాలో 2,10,484 మంది రైతులు ఉన్నారు. అన్నమయ్య జిల్లాలో 2,05,723 మంది రైతులు ఉన్నారు. ప్రతి ఏటా వ్యవసాయానికి రైతాంగం సుమారు రూ.400 కోట్ల మేరకు పెట్టు బడులు పెట్టాల్సి వస్తోంది. రైతుభరోసా పేరుతో ప్రభుత్వ సహాయం, బ్యాంక్ రుణాలు, సొంత పెట్టుబడి, వడ్డీ వ్యాపారుల నుంచి సేకరించిన మొత్తాలు ఉంటున్న సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి రైతు భరోసా పేరుతో పెట్టుబడి సహాయాన్ని అందిస్తామనే హామీని అమలు చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ సీజన్ ముంగిట వైసిపి సర్కారు రైతుభరోసా పథకం పేరుతో రూ.157.86 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2,02,598 మందికి రూ.151 కోట్లను విడతల వారీగా విడుదల చేసింది. అన్నమయ్య జిల్లాలో 2023-24లో రూ.154.77 కోట్లు విడుదల చేసింది. రైతులకు అరకొరగానే అయినా సకాలంలో పెట్టుబడి అందడంతో ప్రాథమిక వ్యవసాయ పనులకు బాగా అక్కరకొచ్చింది. బ్యాంకర్లు వ్యవసాయానికి అందించిన సహకారంతో వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా తప్పించుకుని పంటల సాగు ఊపందుకుంది. రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ సర్కారు అధి కారంలోకి రావడంతో రైతుకు భరోసా అందకపోవడం రైతుల్లో నిరు త్సాహాన్ని కలిగించింది. ప్రతిఏటా జూన్ మాసారంభంతో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల నేపథ్య ంలో రైతాంగానికి పెట్టుబడి ప్రధాన సమస్యగా మారుతోంది. సార్వ త్రిక ఎన్నికల ప్రచారంలో రాష్ట్రంలోని కూటమి నాయకత్వం వైసిపి హామీని అధిగమించి ప్రతి రైతుకూ రూ.20 వేల చొప్పున అంది స్తామని మేనిఫెస్టోలో ప్రకటించింది. ఈ మేరకు పెద్దఎత్తున ప్రచారాన్ని సైతం చేసింది.

ఈ ఏడాది జూన్ నుంచి నేటి వరకు సుమారు నాలుగు నెలలు గడిచిపోతోంది. ఖరీఫ్ సమయం ముగిస్తున్నప్పటికీ రైతు భరోసా పథకం పేరు స్థానంలో అన్నదాత సుఖీభవ పథకం పేరును ప్రకటించడం మినహా ఎటువంటి కసరత్తు చేయకపోవడం రైతుల్లో తీవ్ర నిరుత్సాహాన్ని కలిగిస్తోంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వాటాను సైతం విడుదల చేయకపోవడమేమిటనే విమర్శ రైతు సంఘాల నుంచి వినిపిస్తోంది. రాష్ట్రంలోని టిడిపి, బిజెపి, జనసేన పార్టీల సంయుక్తంగా కూటమి సర్కారు పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే వాటా సహాయాన్ని అయినా విడుదల చేసే విమర్శల నుంచి బయట పడే అవకాశం ఉందేమో ఆలోచించాలని హితోక్తులు వినిపిస్తుండడం గమనార్హం.

రైతులను ఆదుకోండి

సేద్యం భారంగా మారింది. సేద్యం ఖర్చులు అమాంతం పెర గడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం సకాలంలో పెట్టుబడిని అందిస్తే వడ్డీల భారం తప్పుతుంది. వడ్డీలు పెరిగితే రైతులు రుణ ఊబిలో కూరుకుపోతారని గమనించాలి.

- టి.నారాయణ, రైతు, రాచపల్లి, రామాపురం.

సకాలంలో సహకారం అందించాలి

సకాలంలో పెట్టుబడి సహాయాన్ని అందించాలి. ఖరీఫ్ సీజన్లో సాగు ఊపందుకుంటుంది. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా రైతులకు భరోసా లభించకపోవడం దారుణం. సాగు ఖర్చులు పెరుగుతున్నాయి.

- అంజనేయులు, రైతు, సిద్దారెడ్డిపల్లి, చాపాడు.

సాగు ఖర్చులు భారం

వ్యవసాయం ఖర్చులు భారంగా మారుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం రైతుభరోసా కాని, అన్నదాతా సుఖీభవ గాని ఏదో ఒక పేరుతో సకాలంలో పెట్టుబడి సహాయాన్ని అందిం చాలి.

- రామసుబ్బారెడ్డి, రైతు, చల్లబసాయపల్లె, దువ్వూరు.

వృత్తి ధర్మాన్ని బాధ్యతగా నిర్వర్తించాలి : కలెక్టర్

అమరవీరులకు నివాళులర్పిస్తున్న కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి-కడప

వృత్తి ధర్మాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించడంతోపాటు మన ప్రాణాలకు ముప్పు రాకుండా విధి నిర్వహణను బాధ్యతను నిర్వర్తించాలని జాతీయ అటవీశాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్‌రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయం ఆవరణలో జాతీయ అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృత్తి ధర్మాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించడంతోపాటు కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి మన ప్రాణాలకు ఎలాంటి ముప్పు కలగకుండా విధి నిర్వహణ చేయాలని పేర్కొన్నారు. వందేమాతరం గేయంలో సుజాలాం, సుఫలం, మలయజశీతలం, సస్యశ్యామలం అంటే మంచి నీరు ఉండాలని, మంచి ఫలాలుండాలని, మంచి వ్యవసాయం పండాలని, మంచి గాలులు, ప్రకృతి అన్నది చక్కగా ఉండాలని పర్యావరణం సమతుల్యత అన్నది సరిగ్గా ఉండాలన్నారు. కడప జిల్లాలో అత్యధికంగా అటవీ ప్రాంతం ఉన్నదని, జిల్లాకు ఎంతో గర్వకారణమన్నారు. అటవీ ప్రాంతం ఉందంటే అది అంతా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కృషి అని తెలిపారు. అటవీ సంపదను కాపాడుకోవాలని భవిష్యత్ తరాల వారికే కాకుండా ప్రస్తుతం ఉన్న వారి అవసరాలను తీర్చు కొనడమే సుస్థిర అభివ ృద్ధి అన్నారు. అటవీ వనరుల సంరక్షణ వ ృత్తి బాధ్యతను చక్కగా నిర్వర్తించడంతోపాటు తమ కుటుంబ సభ్యుల కొరకు ప్రాణం మీదికి తెచ్చుకో రాదన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో అటవీ ప్రాంతాన్ని బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా, అందరినీ కలుపుకుంటూ, సమన్వయం చేసుకుంటూ చక్కగా విధి నిర్వహణలో నిర్వర్తించడం జరుగుతోందన్నారు. తప్పు చేసే వారి కంటే బాగా ఆలోచించి తమ విధి నిర్వహణలో ఆలోచన ధోరణిని తేజస్సుగా మార్చుకొని విధి నిర్వహణను నిర్వర్తించాలన్నారు. సినిమాల్లో తప్పు చేసే వారిని కథానాయకుడిగా చూపించడం జరుగుతోందని అది సరికాదని సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా ఉండాలన్నారు. మంచి చెడులు మన పక్కనే ఉంటాయని మనం మంచి వైపే ఉండాలని ఉంటామని తెలిపారు. అటవీ ప్రాంత సంరక్షణలో మన ప్రాణ నష్టం కలుగకుండా వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలన్నారు. అవతల వారి ప్రవర్తనను బట్టి మన ప్రవర్తనను కూడా తెలివిగా మార్చుకొని నడవాలన్నారు. అటవీ శాఖలో అధునాతన వస్తు సామాగ్రి, సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, మనం ఇంకా తెలివిగా ఉండి ఆధునికతను నేర్చుకొని విధి నిర్వహణను నిర్వర్తించాలన్నారు. అటవీశాఖ లో ఇంటెలిజెన్స్, కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేసుకోవాలని అందుకు సహాయ సహకారాలు తమ నుండి ఎస్పీ నుండి అందిస్తామన్నారు. మనం చాకచక్యంగా ఉండి అవతలి వారి ఎత్తులను ఓడించాలని అన్నారు. అనాలోచితంగా కాకుండా ఆలోచించి నిర్ణయం తీసుకొని ముందుకెళ్లాలన్నారు. వ ృత్తి ధర్మాన్ని జవాబుతనంగా నిర్వర్తించడంతోపాటు మన జీవితాలను కూడా కాపాడుకోవాలని అన్నారు. అటవీ శాఖలో వృత్తి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అశోక్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఇంకా సహాయం చేస్తామన్నారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ అటవీ ప్రాంత సంరక్షణ ఎంతో బాధ్యతాయుతమైన వృత్తి అని కష్టంతోపాటు తెలివిగా విధి నిర్వహణను నిర్వర్తించుకోవాలని అన్నారు. విధి నిర్వహణలో ఎంత ఒత్తిడి ఉన్నా తెలివిగా మంచి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. ప్రాణం కంటే ఎక్కువ ఏది కాదని అటవీ ప్రాంత సంరక్షణలో పొరపాట్లకు తావివ్వకుండా ఆలోచించి ముందుకెళ్లాలన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్‌రెడ్డి మాట్లాడుతూ అటవీ ప్రాంత సంరక్షణ మన అందరి బాధ్యత అని విధి నిర్వహణను సమర్థవంతంగా నిర్వర్తించుకోవడం తోపాటు మనల్ను మనము కాపాడుకోవాలన్నారు. విధి నిర్వహణలో అప్రపత్తంగా ఉండాలని ముందస్తు ఆలోచనతో ఉండాలన్నారు. చివరిగా అటవీ శాఖ విధి నిర్వహణలో అసువులు బాసిన అశోక్ తల్లికి జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో డివిజనల్ అటవీ అధికారులు గురు ప్రభాకర్, నాగార్జునరెడ్డి, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, అటవీ శాఖ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

కొత్త తరానికి సాహితీ బాటలు వేసిన 'దువ్వూరి'

మాట్లాడుతున్న మూల మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్

కవిగా, రచయితగా, విమర్శకులుగా, ప్రసిద్ధులైన 'కవి కోకిల' దువ్వూరి రామిరెడ్డి సంప్రదాయ రీతులను మిళితం చేసి కొత్త తరానికి సాహితీ బాటలు వేసిన 'కర్షక కవి' అని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో బుధవారం వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు దువ్వూరి రామిరెడ్డి 77వ వర్ధంతిని నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తర్వాత మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ దువ్వూరి వారి శైలి ప్రత్యేకమైందని,ఆయన కలకండ వంటి కమ్మని కావ్యాలు రాయడమే కాకుండా, అరబిక్ భాషల నుంచి ఎన్నో గ్రంథాలను నవ్య రీతిలో ఆంధ్రీకరించిన ఘనుడని, ఆయనకు 1929లో విజయవాడ ఆంధ్ర మహాసభ ద్వారా'కవి కోకిల' బిరుదు ప్రధానం చేశారన్నారు. విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ పాలెం వేణుగోపాల్ మాట్లాడుతూ దువ్వూరి రాసిన కృషీవలుడు అద్భుతమైన కావ్యమని, అందులో వ్యవసాయదారుల స్థితిగతులు గొప్పగా చిత్రించారని, ఆయన రచించిన పానశాల తాత్విక నేపథ్యంతో గొప్పగా రాయబడిందన్నారు. చరిత్రకారులు కల్లూరి బాలయల్లారెడ్డి మాట్లాడుతూ దువ్వూరి వారు రసిక జనానందం, అహల్యానురాగాలు మొదలైన ప్రబంధాలతో పాటు కర్షక విలాసం, జలధాంగన, కుంభ రాణ, సీతా వనవాసం మొదలైన నాటకాలు రాశారన్నారు. దేవరశెట్టి గంగయ్య మాట్లాడుతూ చిత్రనళీయం సినిమాకు కథ రాసి, దర్శకత్వం వహించిన మొట్టమొదటి తెలుగు కవి దువ్వూరి వారేనన్నారు. కార్యక్రమంలో రంగస్థల కళాకారులు సుధాకర్, ప్రకాశం, పట్నం సుబ్బరాయుడు, బాల ఓబయ్య, తపలిస్ట్ గంగయ్య పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై అధికారుల నిర్లక్ష్యం : సిఐటియు

ధర్నా చేస్తున్న సిఐటియు, మున్సిపల్ నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

విజయవాడ వరద శుభ్రతలో పాల్గొన్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య అన్నారు. బుధవారం కార్పొరేషన్ ఎదుట ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల ఇబ్బందులను తొలగించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ నాయకులు సుంకర రవి మాట్లాడుతూ వరద బాధితులకు సహాయంగా పోయిన మన కార్మికులు వీరే బాధితులుగా మారిన పరిస్థితి కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మందికి చేతులకు బొబ్బలు కట్టాయని తెలిపారు. మరికొందరు తీవ్ర జ్వరంతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మరికొందరు భోజనం పడక కడుపు నొప్పులతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. నగర పాలక సంస్థ అధికారులు వెంటనే స్పందించి విజయవాడ వెళ్లిన కార్మికులందరిని తిరిగి కడపకు రప్పించాలని కోరారు. వారికి పూర్తి స్థాయిలో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమం వద్దకు నగర మేయర్ సురేష్ బాబు, అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రం విచ్చేసి వెంటనే వారిని వెనక్కి పిలిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సి.పి.అరుణ్, చెన్నయ్య, నారాయణ, రవి, సంతోషమ్మ, కార్మికుల పాల్గొన్నారు.

అజంతా షూ కంపెనీ విస్తరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

కడప నగరంలో ఏర్పాటైన అజంతా షూ కంపెనీ దినదినాభివృద్ధి చెంది విస్తరించాలని కలెక్టర్ శివశంకర్ ఆకాంక్షించారు. బుధవారం స్థానిక మద్రాసు రోడ్డులోని గోకుల్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన అజంతా షూ కంపెనీని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ కోరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ డాక్టర్ కె.వెంకట చలపతి, సతీమణి విజయ చెన్నై సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో లెదర్ ప్రాసెసింగ్ కెమికల్స్‌లో రీసెర్చ్ చేసి పిహెచ్‌డి చేసి కూడా తీసుకొని నాయనమ్మ స్ఫూర్తితో అజంతా షూ కంపెనీ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉండే విధంగా సరసమైన ధరకు అందించాలని కోరుతున్నామన్నారు. వైయస్సార్ జిల్లా కడప కొప్పర్తిలో ఒక మంచి ఇండస్ట్రియల్ పార్కును 3600 ఎకరాల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. ఆ ప్రాంతంలో లెదర్ ప్రాసెసింగ్ యూనిట్‌ను చేయదలిచితే సహాయ సహకారాలందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జి కమిషనర్ రాకేష్ చంద్ర, కోరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ డాక్టర్ కె.వెంకట చలపతి, సతీమణి విజయ, చీఫ్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి, ఎండి కె.వి.రమేష్, మేనేజింగ్ పార్ట్నర్ కె.విజయ్, డైరెక్టర్ గోపికృష్ణ, ప్రజాప్రతినిధి కందుల శకుంతల పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కడప

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తత కలిగి ఉండాలని ఉండాలని 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి అన్నారు. కడప నగరంలోని తెలుగుగంగ కాలనీలో నిర్వహిస్తున్న కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ (సిఎటిసి)లో భాగంగా బుధవారం ఎన్‌సిసి క్యాడెట్లకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట సిఐ మధు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్‌లకు ఆకర్షితులై ఆన్‌లైన్ మోసాలకు గురవుతూ విద్యార్థులు తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. ఆన్ లైన్ గేమ్స్ అయినటువంటి గూగుల్ ప్లే, పబ్జి, వీడియో గేమ్స్ వంటి వాటికి ఆకర్షితులై ఆర్థికంగా నష్టపోవడంతో పాటు మానసిక ఒత్తిడిలకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో క్యాంపు డిప్యూటీ కమాండెంట్ లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య, ఎన్‌సిసి అధికారులు మహేష్, నాగరాజు నాయక్, స్వామినాథ్ పరేడ్ శిక్షకులు సుబేదార్ మేజర్ అనిల్ కుమార్, సి.ఎల్.ఎన్.రెడ్డి, కొండారెడ్డి, సందీప్, బస్నెట్ పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-కడప అర్బన్

మానవ హక్కులపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేపట్టి వారి హక్కులను సద్వినియోగం చేసుకొనేలా సదస్సులు నిర్వహించనున్నామని ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం జాతీయ కాసలకోనయ్య స్పష్టం చేశారు. ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం 4వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం జిల్లా కార్యాలయంలో జిల్లా చైర్మన్ లోకేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి సభ్యులకు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు పాశం రవికుమార్, రాయలసీమ రీజినల్ మీడియా చైర్మన్ రాఘవ, రాయలసీమ వర్కింగ్ చైర్మన్ రామకృష్ణ, రాయలసీమ కో-ఆర్డినేటర్ సుబ్బరామయ్య, జిల్లా మహిళా విభాగ చైర్‌పర్సన్ శిల్పారెడ్డి, జిల్లా మైనారిటీ విభాగ చైర్మన్ జాకీర్, జిల్లా మైనార్టీ విభాగ వైస్ చైర్మన్ గౌస్, కడప సిటీ చైర్మన్ ఇర్షాద్, ప్రతినిధులు శ్రీనివాసులు, బాలకృష్ణ, చంద్ర ఓబులయ్య సభ్యులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత నివారించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కడప అర్బన్

జిల్లాలోని ప్లస్ టు ఉన్నత పాఠశాలల్లో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల స్థానంలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని దానిని నివారించడానికి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు జిల్లా విద్యాశాఖాధికారిని కోరారు. బుధవారం సాయంత్రం డిఇఒ కార్యాలయంలో పరిపాలనాధికారి మునీర్‌ఖాన్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ముఖ్యంగా ప్లస్ టు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు బోధనకు దూరమవుతున్నారని, జిల్లాలోని ప్లస్ టు ఉన్నత పాఠశాలలో ఏర్పడిన ఖాళీలతో పాటు ఉన్నత పాఠశాలల్లో దీర్ఘకాలిక సెలవులపై ఉన్న ఉపాధ్యాయుల స్థానంలో మిగులు ఉపాధ్యాయులుగా ఉన్న పాఠశాల సహాయకులను పని సర్దుబాటు ద్వారా భర్తీ చేసి విద్యార్థుల విద్యాబోధనకు ఆటంకం లేకుండా చూడాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా పని సర్దుబాటు ద్వారా ఉపాధ్యాయులను నియమించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఏజాస్ అహమ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, నాయకులు బత్తుల చంద్రశేఖర్, సుబ్బారావు, యడాల సురేష్ కుమార్, నాగిరెడ్డి, ఎంవిఎస్ రాజు, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

బిసిసిఐ, ఎసిఎ నిబంధనల ప్రకారం క్రికెట్ ఎంపికలు

ప్రజాశక్తి-కడప : జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఎంపికలు బిసిసిఐ, ఎసిఎ నిబంధనల ప్రకారం నిర్వహిస్తామని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.రెడ్డి ప్రసాద్ తెలిపారు. ప్రతి సంవత్సరం జిల్లా స్థాయి ఎంపికలు చేసే సమయంలో బిసిసిఐ, ఎసిఎ నిబంధనల ప్రకారం జిల్లా జట్ల ఎంపికలు చేస్తామన్నారు. ఎంపికలు బాలురు, పురుషుల విభాగంలో అండర్-14, 16, 19, 23, సీనియర్స్ విభాగాల్లో, బాలికలు, మహిళలు అండర్-15, 19, 23, సీనియర్ విభాగాల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఎంపికల సమయంలో సెలక్షన్ కమిటీ ఏర్పాటు చేసి, కమిటీలో సభ్యులుగా రాష్ట్ర జట్టు క్రీడాకారులు, అసోసియేషన్ సభ్యులు ముగ్గురు ఉంటారని, వీరు ఎంపికలు నిర్వహిస్తారని తెలిపారు. ఎంపికలకు సంబంధించి వయస్సు విభాగానికి జన్మదిన ధ్రువీకరణ పత్రం, రెసిడెన్స్‌కు సంబంధించి ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, పాస్‌పోర్ట్‌లలో ఏదో ఒకటి ఉండాలని తెలిపారు. విద్యార్థులకు సంబంధించి మూడు సంవత్సరాలు స్టడీ సర్టిఫికెట్, ఎస్ఎస్‌సి మార్కుల జాబితా ఏదో ఒకటి తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను సరిచూసి, అర్హులను మాత్రమే ఎంపికల్లో పాల్గొనేలా చేసి ప్రతిభ గల క్రీడాకారులను మాత్రమే జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఎవరైనా క్రీడాకారులు తప్పుగా ధ్రువీకరణ పత్రాలను సమర్పించినట్లు ఆరోపణలు వస్తే వారిపై కమిటీ వేసి, నిజ నిర్ధారణ చేసిన తరువాత అనర్హుడని తెలిస్తే జట్టు నుంచి వెంటనే తొలగిస్తామని తెలిపారు.

గండికోట లోగో రూపకల్పన పోటీలకు ఆహ్వానం

ప్రజాశక్తి - కడప : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 27న గండికోట పర్యాటక కేంద్రంలో నిర్వహించే ఉత్సవాలకు సంబంధించి లోగో డిజైన్, టాగ్ లైన్ రూపకల్పన పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఎఫ్ఒ సందీప్‌రెడ్డి, డిఆర్వో గంగాధర్ గౌడ్, స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి గండికోట అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం"లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిందన్నారు. గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఉత్తమ లోగోకు రూ.25 వేలు, ఆంగ్లంలో అత్యంత ఆకర్షణీయమైన ట్యాగ్‌లైన్ తయారు చేసినందుకు రూ.15 వేలు నగదు బహుమతి ఇస్తామన్నారు. గండికోట పర్యాటకానికి సంబంధించి అదనపు సమాచారం కోసం ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, ఫేస్బుక్ "విజిట్ గండికోట" పేజీలను విజిట్ చేసి ఫాలో అవ్వాలని తెలిపారు. పర్యాటక కేంద్రం పరిధిలో పర్యాటకులకు విద్యుత్, తాగునీరు, టాయిలెట్లు, షెల్టర్లు తదితర కనీస సదుపాయాలైన కల్పించాలన్నారు. ఆర్కియాలజీ, మైన్స్ శాఖల ఆధ్వర్యంలో గండికోట గార్జ్ కు సంబంధించిన జియోలాజికల్ ప్రాశస్త్యాన్ని క్లుప్తంగా వివరించేలా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చిన్న పిల్లలకు వినోదాన్ని అందించేందుకు గండికోట పరిసరాల్లో ప్లే జోన్ ఏర్పాటు చేయాలన్నారు. గండికోట మాస్క్ పరిసరాల్లో హార్స్ రైడింగ్ రూట్, సెల్ఫీపాయింట్ ఏర్పాటు చేయాలన్నారు. గండికోటకు అతి సమీపంలో ఉన్న మైలవరం రిజర్వాయర్, అందులోని బోటింగ్ పాయింట్ తోపాటు ఆర్కియాలజీ మ్యూజియం, నగరవనం, సాహస క్రీడలు మొదలైన వినోద విహార కార్యక్రమాలను పర్యాటకులు ఆస్వాదించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా టూరిజం ఆఫీసర్ రాంకుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, గండికోట గ్రామ పంచాయతీ ప్రజలు, టూరిజం అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయ నిధికి రూ.45 వేలు వితరణ

ప్రజాశక్తి - కడప : వరద బాధితుల సహాయార్థం జిల్లా సర్వే, భూమి రికార్డుల శాఖ తరుపున జిల్లా సర్వే అధికారి మురళీకృష్ణ, సర్వే డిపార్ట్మెంట్ సిబ్బంది అందరూ కలిసి ముఖ్యమంత్రి, వరద బాధితుల సహాయ నిధికి రూ.45 వేలు చెక్కును జిల్లా కలెక్టర్ ద్వారా బుధవారం అందజేశారు.

కాంగ్రెస్‌లో చేరిన బండి జకరయ్య

ప్రజాశక్తి - కడప : కడప నగరానికి చెందిన పిసిసి మాజీ ఉపాధ్యక్షులు, ప్రస్తుత వైసిపి నేత బండి జకరయ్య తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. డిసిసి జిల్లా అధ్యక్షులు విజయ జ్యోతి ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు షర్మిల సమక్షంలో బుధవారం విజయవాడలో పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా జకరయ్య మాట్లాడుతూ తిరిగి సొంత గూటికి చేరడం చాలా సంతోషంగా ఉందని, జిల్లాలో విజయ జ్యోతి, షర్మిల ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయాన్ని కల్లా పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తన వంతు సహాయం చేస్తానని తెలిపారు.

వైవీయూలో విద్యార్థుల ఘర్షణ

ప్రజాశక్తి-కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు గాయపడ్డారు. బుధవారం ఉదయం మెస్‌లో ఉన్న ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ చదువుతున్న స్వామి అనే విద్యార్థి తన వైపు కోపంగా చూశాడని మైక్రో బయాలజీ సురేష్ అనే విద్యార్థి తన చేతిలో ఉన్న ప్లేట్‌తో అతన్ని కొట్టాడు. వెంటనే స్వామి క్యాంపస్ హాస్టల్లో తన గదికి వెళ్లి తోటి విద్యార్థులకు జరిగిన విషయం చెప్పడంతో వారంతా కలిసి వచ్చి సురేష్‌పై స్టీల్ రైలింగ్‌తో కొట్టడంతో తలకు గాయమైంది. విషయం తెలియగానే విసి ప్రొఫెసర్ కె.కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య పి.పద్మ విద్యార్థుల వద్దకు వెళ్లి సంఘటనకు గల కారణాలను రాబట్టారు. విషయాన్ని పోలీసులకు చేరవేశారు. గాయపడిన విద్యార్థికి విశ్వవిద్యాలయంలో వైద్యసేవలు చేశారు. ఈ సందర్భంగా వైవీయూ ప్రిన్సిపల్ మాట్లాడుతూ అనుకో కుండా జరిగిన సంఘటన అని, గతంలో వీరిమధ్య ఎలాంటి పొరప చ్చాలు లేవన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెండ్లిమర్రి సిఐ చల్లని దొర సిబ్బందితో హుటాహుటిన యూనివర్సిటీకి వచ్చి సంఘటనకు గల కారణాలను ఆరా తీశారు. ఐదుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

16న ఎస్ఎస్ఎ జెఎసి సదస్సు

ప్రజాశక్తి-కడప అర్బన్ : కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 16వ తేదీ సమగ్ర శిక్ష జెఎసి ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వెంకటసుబ్బయ్య, సమగ్ర శిక్ష జిల్లా జెఎసి రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, ఐఆర్‌పి నాయకులు ఎం.కరుణాకర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని రకాల ఉద్యోగులు ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

వరద బాధితులకు అండగా సిఎం చంద్రబాబు



మాట్లాడుతున్న అక్బర్

ప్రజాశక్తి-కడప అర్బన్ : విజయవాడను నిలకడ విజయవాడగా చేసి యుద్ధ ప్రాతిపదంగా పనులన్నీ చక్క బెట్టి 10 రోజుల తరువాత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఇంటికి పోయారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. బుధవారం పాత బస్టాండ్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు వరదతో బయడుతున్నారని, బాధిత ప్రణాలను నా ప్రాణం అండగా వేస్తానని స్వయంగా వరద ప్రాంతాల్లోకి పోయి విషయం తెలుసుకుని వారికి రక్షణగా సహాయం అందిస్తూనే, మరో పక్క బుడమేరు గండ్లను పూడ్చి వేయించారని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ పరికరాలు పాడై పోయిన మిక్సీ, కుక్కర్, ఫ్యాన్, కూలర్, వాషింగ్ మిషన్, ఫ్రిడ్జ్, టీవీ, గ్యాస్ పోయి వాటిని వీలైనంతగా స్పేర్ పార్ట్స్‌తో సహ వీలైనంతగా ఉచితంగా రిపేరు చేసేవిదంగా తయారీ కంపెనీలతో ముఖ్యమంత్రి మాట్లాడారని తెలిపారు.

స్వర్ణకార సభ్యులను సన్మానిస్తున్న మహమ్మద్ గౌస్

స్వర్ణకారుల పరిస్థితి దారుణం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

స్వర్ణకారుల పరిస్థితి దారుణంగా ఉందని రాష్ట్ర స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడు ఎండి అయూబ్‌ఖాన్ పేర్కొన్నారు. స్థానిక దర్గాబజార్‌లో చెక్కుడు మమ్మద్ గౌస్ దుకాణంలో నూతన స్వర్ణకారుల సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు శివరాం, సహాయ కార్యదర్శి ఖలీల్, అక్రమ్, కార్యవర్గ సభ్యులు ఎండి అయూబ్ ఖాన్, మహమ్మద్ గౌస్ (చెక్కుడు) దస్తగిరి, ముస్తఫా, జిఎం గౌస్, ఖాజా మాజీటౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ ముహమ్మద్ గౌస్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఎండి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ బంగారు ధర పెరగడం వల్ల పనులు లేక ఆటో డ్రైవర్‌గా, మార్కెట్‌లో పనులు, బేల్దారు పనులపై శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. స్వర్ణకారులకు స్వర్ణ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి తక్కువ బాడుగలతో రూములు ఏర్పాటు చేసి వారికి సబ్సిడీ రుణాలు అందించి ప్రోత్సహించాలన్నారు. స్వర్ణకల్యాణ మండపం ఏర్పాటు చేసి వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటామన్నారు. తమకు రావలసిన హక్కుల కోసం పోరాటం చేస్తామని అనకాపల్లి ఎంపీ రమేష్ నాయుడు, స్థానిక ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి వారితో మాట్లాడి మాకు కావలసిన స్వర్ణ కాంప్లెక్స్ ఏర్పాటుకు సహకరించాలని ఆయన కోరారు.

నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

మైదుకూరు డిఎస్‌పి రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

వినాయక నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని మైదుకూరు డిఎస్‌పి రాజేంద్రప్రసాద్ సూచించారు. నిమజ్జన ప్రాంతం బ్రహ్మంసాగర్‌ను బుధవారం డిఎస్‌పి, మైదుకూరు రూరల్ సిఐ శివశంకర్, ఎస్‌ఐ చంద్రశేఖర్, తహశీల్దార్ దామోదరరెడ్డి, విద్యుత్ ఎఇతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి ఆయా శాఖల సిబ్బందికి పలు సూచనలు చేశారు.

మాదక ద్రవ్యాల నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మైదుకూరు

జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 15 రోజులు పాటు జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాల వాల్‌పోస్టర్‌ను బుధవారం మైదుకూరు డిఎస్‌పి రాజేంద్రప్రసాద్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువగా యువత సరదాల కోసం మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. తమ డివిజన్ పరిధిలో ఎక్కడైనా మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా మత్తు పదార్థాలు అమ్మిన, తీసుకున్నా దగ్గర్లో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో పట్టణ సిఐ సయ్యద్ ఆసం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వాగ్దాడం శివశంకర్, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, హుస్సేన్ సాబ్ పాల్గొన్నారు.

ప్రతి పంచాయతీలో వంద మందికి 'ఉపాధి'

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

ప్రతి పంచాయతీలో వంద మంది కూలీలకు తగ్గకుండా ఉపాధి పనులు చూపించాలని ఎంపిడిఒ వెంగమునిరెడ్డి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో బుధవారం మధ్యాహ్నం 'ఉపాధి'పై సమీక్ష సమావేశాన్ని ఎంపిడిఒ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజులకు దగ్గరగా ఉన్న కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హౌసింగ్ 90 మాండేస్ కింద మస్టర్లను జనరేట్ చేయాలని, ఉద్యాన కింద అనుమతులు తీసుకున్న లబ్ధిదారులకు వెంటనే ఫిట్టింగ్, ప్లాంటేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఇన్‌స్టిట్యూషన్, బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ వర్క్‌లను వెంటనే పూర్తి చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధి ఎపిఒ హరికృష్ణ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న గుర్రప్ప, ఉమాదేవి

కొత్తకొట్టాలలో అన్నదానం

ప్రజాశక్తి - ముద్దనూరు

వినాయక చవితి సందర్భంగా శ్రీ గురు యువసేన యూత్ ఆధ్వర్యంలో కొత్తకొట్టాల వీధిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కడప జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఎమ్ గుర్రప్ప, ఎర్రగుంట్ల మార్కెట్ యార్డు కమిటీ మాజీ ఛైర్‌పర్సన్ ఎమ్ ఉమాదేవి, మాజీ ఎంపిటిసి వరదారెడ్డి, నియోజకవర్గ వైసిపి యువనేత చింతా నవజ్యోత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం కోలాహలంగా వినాయకుడి గ్రామోత్సవం నిర్వహించి, నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓబులేసు యాదవ్, షరీఫ్, దస్తగిరి, రంగనాయకులు, గురుతేజ, అనిల్, దస్తగిరి, భక్తులు పాల్గొన్నారు.

కాశినాయన : మండల కేంద్రమైన నరసాపురంలో ఐదవరోజు గణేష్ నిమజ్జనాలు ఉత్సాహంగా కులమత భేదం లేకుండా గ్రామోత్సవాలు, నిమజ్జనాలు ఘనంగా చేశారు. వినాయక చవితి పండుగ నుంచి నరసాపురంలోని అన్ని విధుల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రతిరోజు పూజలు నిర్వహించారు. విగ్రహాల దగ్గర లడ్డూ, కలశం చెంబు వేలం వేయగా.. లక్షల్లో పలికాయి.

నిమజ్జనానికి తరలివెళుతున్న విగ్రహాలు

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

ప్రజాశక్తి - కమలాపురం టౌన్

పట్టణ పరిధిలోని చదిపిరాళ్ల గ్రామానికి చెందిన రైతు రఘురాంకు చెందిన ఎద్దు అప్పాయపల్లె గ్రామ పరిధిలో బుధవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. రైతు రఘురాం పాపాగ్ని నది నుంచి ఎద్దుల బండితో ఇసుక తోలుకుంటుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రెండు ఎద్దులకు, రైతుకు విద్యుత్ షాక్ తగిలింది. రైతు, మరో ఎద్దు ప్రమాదం నుంచి బయటపడ్డారు. దారిలో నీరు ఉండడం.. పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో కరెంట్ పాస్ అయిందని స్థానికులు తెలిపారు. రూ.75,000 విలువచేసే తన ఎద్దు చనిపోయిందని రైతు వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

మృతి చెందిన ఎద్దు

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి

ప్రజాశక్తి - ముద్దనూరు

పత్తి పంటలో గులాబీ రంగు, రసం పీల్చు పురుగు నివారణకు తగిన చర్యలు తీసుకుని యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని కడప ఆగ్రోనామి శాస్త్రవేత్త భాగవత ప్రియ సూచించారు. మండలంలోని కె.తిమ్మాపురం గ్రామంలో సాగులో ఉన్న పంటలను బుధవారం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి నాగభూషణ్‌రెడ్డి, ఆగ్రోనామి శాస్త్రవేత్త భాగవత ప్రియ, ముద్దనూరు సహాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య పరిశీలించారు. అనంతరం పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త భాగవతప్రియ మాట్లాడుతూ పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి, పలు సూచనలు చేశారు. ఎఒ నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి నివారించుటకు పసుపు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మొదటి దశలో వేప నూనె ఒక లీటరు నీటికి 5 ఎమ్ఎల్ కలిపి పిచికారీ చేసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చున్నారు. కొర్ర పంటను పరిశీలించి సాగు ఖర్చు వివరాలు, పద్ధతుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. కొర్రలో రకాల గురించి రైతులకు వివరించారు. శనగ పంటలో ఎన్‌బిఇజి 452 రకం రైతులకు మిషన్ కోతకు మంచి అనువైన రకం అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త, అధికారులు

పులివెందుల ప్రజలపై కక్ష సాధింపు వద్దు

మెడికల్ కళాశాల కోసం ఆన్‌లైన్ ఆప్షన్ ఇవ్వండి : మున్సిపల్ చైర్మన్, వైసిపి నాయకుల వినతి

ఆర్‌డిఒకు వినతిపత్రం అందిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైసిపి నాయకులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల ప్రాంత ప్రజలపై కక్ష సాధింపు వద్దని, పులివెందులలో కొత్త వైద్య కళాశాలకు 2024-25 విద్యా సంవత్సరానికి 50 ఎంబీబీఎస్ సీట్లతో అడ్మిషన్లు చేపట్టడానికి నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) అనుమతులు మంజూరు చేసిందని, కానీ దరఖాస్తు చేసుకోవడానికి ఆన్‌లైన్‌లో ఆప్షన్ ఇవ్వడం లేదని తెలిపారు. వెంటనే ఆప్షన్ వచ్చేలా చూడాలని బుధవారం ఆర్డిఒ వెంకటేష్‌కు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైసీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వరప్రసాద్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని కే వేలంవారిపల్లిలో సుమారు రూ.640 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ మెడికల్ కళాశాలకు సంబంధించి పులివెందుల ప్రాంత ప్రజలపై నూతన ప్రభుత్వం కక్ష సాధించవద్దని కోరారు. నూతన ప్రభుత్వం కొత్త మెడికల్ కళాశాలలో అడ్మిషన్‌లు ప్రారంభించి విద్యార్థులను ఎంపిక చేయాలన్నారు. కళాశాలలో బోధనలు జరిగేలా చూడాలన్నారు. కూటమిలోని ఈ ప్రాంత నాయకులు మెడికల్ కళాశాలపై, ఈ ప్రాంత ప్రజలపై అభిమానం చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గంగాధర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు దాసరి చంద్రమౌళి పాల్గొన్నారు.

రూ.80 కోట్ల డిపాజిట్లు చేయడమే లక్ష్యం

- టౌన్ బ్యాంకు నూతన అధ్యక్షులు బి.వెంకటసుబ్బారెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.80కోట్లు పైబడి డిపాజిట్ల సేకరణ లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నట్లు ప్రొద్దుటూరు టౌన్ బ్యాంకు అధ్యక్షులు బొగ్గుల వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. నూతనంగా టౌన్ బ్యాంకు అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సుబ్బారెడ్డి బుధవారం 'ప్రజా శక్తి'తో మాట్లాడారు. తొలుత ఈ పదవి వచ్చేందుకు కారకులైన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2023-24లో అన్ని రకాల డిపాజిట్లు కలిపి రూ.75కోట్లుగా ఉందని, ఈ డిపాజిట్లను మరింత పెంచి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.80కోట్లు నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత భవనం ఇరుగ్గా ఉంటూ సిబ్బంది, ఖాతాదారులకు అసౌకర్యంగా ఉందని, రెండవ సొంత భవనానికి ప్రయత్నిస్తున్నామన్నారు. పట్టణ నడిబొడ్డులో మూడు ప్రదేశాలు గుర్తించామన్నారు. ఇందులో ఒకదాన్ని నిర్ణయించి పెద్దాయన వరదరాజులరెడ్డి సహకారంతో త్వరలో అందరికీ సౌకర్యవంతంగా ఉండే విధంగా భవనాన్ని నిర్మిస్తామన్నారు. రూ.92లక్షలు భవన నిధి ఉందని, దీనికి తోడుగా కొంత రుణం తీసుకొని సొంతం భవనాన్ని నిర్మిస్తామన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి రోజువారి వ్యాపారంలో ఉన్నవారికి రూ.55కోట్లు రుణంగా ఇచ్చామన్నారు. రూ.2.50కోట్లు షేర్ క్యాపిటల్‌గా ఉందన్నారు. రూ.8కోట్ల 40లక్షలు నికరంగా సొంత నిధులు ఉన్నాయన్నారు. మొత్తం సభ్యులు షేర్ హోల్డర్లుగా 8,666 మంది ఉన్నారన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో నాలుగు టౌన్ బ్యాంకులు ఉన్నాయన్నారు. ఈ నాలుగు శాఖలు లాభాల బాటలో ఉన్నాయన్నారు. ప్రొద్దుటూరు శాఖ రూ.71,76,658, యర్రగుంట్ల రూ.49,10,187, కడప రూ.8,09,662, బద్వేలు రూ.44,68,368 లాభాల్లో నడుస్తున్నాయన్నారు. మైదుకూరులో 5వ శాఖను ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. గత పదేళ్లుగా ఎలాంటి మొండి బకాయిలు లేకుండా వ్యాపారం చేయడం వల్ల ప్రొద్దుటూరు బ్రాంచ్ 'ఏ' గ్రేడ్‌లో ఉందన్నారు. ఇందుకు ఖాతాదారుల, పాలకవర్గం, సిబ్బంది సహకారం మరువలేనిదన్నారు. వీరందరి తోడ్పాటుతో మరింత మెరుగైన సేవలందిస్తూ సామాన్యుడి అర్థికాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తూ టౌన్ బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తామని అధ్యక్షులు సుబ్బారెడ్డి తెలిపారు.

ధర్నా చేస్తున్న కార్మికులు

కార్మికులను వెనక్కి రప్పించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

వరద బాధితులు సహాయార్థం విజయవాడకెళ్లిన కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని, వెంటనే వారిని వెనక్కు రప్పించాలని మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు కోరారు. కార్మికులకు సౌకర్యాల కల్పనలో విఫలమైనందుకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీల నుండి దాదాపు 800 కార్మికులు వెళ్లారని, వీరికి కనీస సౌకర్యాలు కూడా లభించడం లేదన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాల్టీ నుండి 100 మంది కార్మికులు వెళ్లారన్నారు. అక్కడ ఏకధాటిగా విధులు నిర్వహించడం వల్ల కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. అక్కడ కార్మికుల గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. బాధితుల రక్షణకు వెళ్లిన కార్మికులకు ఒక నెల జీతం బోనస్‌గా మంజూరు చేయాలని, వారికి సెలవులు ఇవ్వాలన్నారు. వారిని వెంటనే వెనక్కు రప్పించాలని లేనిపక్షంలో ఆందోళనా కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి సాల్మన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయకుమార్, పట్టణ కోశాధికారి రాఘవేంద్ర, రవికుమార్, గుర్రమ్మ, నీతమ్మ, ప్రమీలమ్మ, రమాదేవి, నీతమ్మ, అన్నపూర్ణ, కమిటీ సభ్యులు నాగేంద్ర, మోహన్, లంక రవి పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు సరిచేయలేరా..!

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పట్టణంలో గణేష్ విగ్రహాల నిమజ్జనానికి వెళ్లే క్రమంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్న పరిస్థితి అని, అధికారులు సరి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా పట్టణంలోని వార్డులలో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారని, నిమజ్జనం చేయాలంటే ప్రజలు విద్యుత్ తీగలు కిందకి వేలాడుతూ ఇబ్బందులు గురిచేస్తున్నాయని తెలిపారు. సరి చేయాల్సిన అధికారులు కేవలం మండపాలకు విద్యుత్ ఛార్జీలు వసూలు చేసేమీద ఉన్న శ్రద్ధ.. విద్యుత్ తీగలు సరి చేసే దానిపై పెట్టలేరా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా విద్యుత్ తీగలు సరిచేయాలని డివైఎఫ్ఐ యువజన సంఘం కోరుతోందన్నారు.

పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహిస్తున్న సూపర్‌వైజర్

నాగిరెడ్డిపల్లెలో ఘనంగా మాసోత్సవాలు

ప్రజాశక్తి - చక్రాయపేట

చక్రాయపేట పంచాయతీలోని నాగిరెడ్డిపల్లెలో సెక్టార్ సూపర్‌వైజర్ నాగ సుభాషిణి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ మహిళలు, బాలింతలు, గర్భిణులు, పిల్లలు రక్త హీనత బారిన పడకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. మాసోత్సవాలను ప్రతి గ్రామంలో నిర్వహించి, సమతుల్య ఆహారం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పౌష్టికాహారం లోపిస్తే గర్భిణులు తక్కువ బరువు ఉన్న బిడ్డలకు జన్మనిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం మేహరాజ్, జిఎంఎస్ కె.మేఘాలత, అంగన వాడీ టీచర్ లలిత, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- జెవివి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడాస్థల ప్రహరీ చుట్టూ మొక్కలు బుధవారం మొక్కలు నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుంధర దేవి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాల బయన్న, నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయ కులు జయ రాజ్, కేవి సుబ్బయ్య, దినేష్, చాంద్‌బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IVth Addl. JUNIOR CIVIL JUDGE

O.S.No. 226/2024

Kuppala Venkata Lasya, D/o Ram Pratap, aged 6 years, Minor rep.by her mother Madhavi aged 33 years, D.No.31/77, Devuni Kadapa, Kadapa.

...Plaintiff

Vs

Kuppala Ram Prathap, S/o Late Lakhmi Narayana aged 34 years, Nagireddypalli village, Buggalapalli, C.K.Dinne Mandal, Kadapa Dist.

...Defendant

NOTICE

వాది ప్రతివాదిపైన భాగపరిష్కారముల కోసం దావా దాఖలు చేసివున్నది. పై దావా 13.9.2024న రాజశ్రీ పై కోర్టు నందు వాయిదా వున్నది. ప్రతివాది అయిన మీరు రాజశ్రీ పై కోర్టు నందు 13.9.2024 ఉదయం 10.30 గంIIలకు హాజరై ఏమైనా అభ్యంతరములు వున్న తెలుపుకొవలసినది. లేనియెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.

K.MASTHANAIAH
Advocate For Plaintiff

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE:: KADAPA

O.S.NO. 232/2021

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager,Ramanapalli Branch, Kadapa

...Plaintiff

Vs

Sri Bhavana SHG, Chinnamasupalli,
Rep. by its 1st and 2nd leader(D1 and D2).
3). Davanam Suseela, wife of prakasam, aged about 40 Years,
4).Lanka Sri Devi, wife of pullaiah, aged about 35 years,
6). Davanam Rojamma, wife of Kanakaraju, aged about 50 years, 10). Pydikalva Shanthi, Wife of Yesob, aged about 40 years,
All are R/at Chinna Machupalli, Chennur Mandal, Kadapa District.

...Defendants

NOTICE TO DEFENDANT NO's 3, 4, 6 and 10.

Whereas the above Plaintiff filed the suit against the defendants for recovery of the amount due under loan and the said suit stands posted to 30/09/2024 at 10.30AM for defendants No.3,4,6 and 10 appearance. If the defendant No. 3,4,6 and 10 fails to appear the matter will be decided Ex-Parte.

K.KRISHNA MURTHY, B.A., B.L.,
Advocate for the Plaintiff,
KADAPA.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: KADAPA

I.A.No. 1218 of 2024 in A.S. No. of 2024

Between:
Obili Siva Sankar, Son of Obili Subbarayudu, aged about 44 years, Hindu, resident of D.No. 86/99, Sivanandapuram Colony, Kadapa City and District. **...Petitioner/Appellant/3rd party**

And

R 1 . Kundla Siva Narayana Reddy, Son of late Subba Reddy, aged about 66 years, Hindu, resident of D.No. 1/1824, Apparao Building, Near PF Office, Yerramukkapalle Village, Kadapa City and District.
R.5 G. Sumathi, wife of late G. Chakravarthi, aged about 47 years, Hindu, resident of D.No.1/2701, Housing Board Colony, Kadapa City, Kadapa District. **...Respondent/Respondent/ Plaintiff and defendant**

ప్రతివాదులకి నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాదులు 1, 5 హాజరు నిమిత్తము తేదీ. 04/10/2024 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసు కోవలయును లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

యం. సురేష్ కుమార్
అడ్వకేటు, కడప
సెల్ - 9440673990

మాట్లాడుతున్న సిఐ మోహన్

మత్తు పదార్థాలు ఆరోగ్యానికి ప్రమాదకరం

ప్రజాశక్తి - ఖాజీపేట

యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను, ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దని ఖాజీపేట సిఐ మోహన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సిఐ మోహన్, విశ్రాంత డిఎంహెచ్ఒ గుణ శేఖర్, స్టెప్ సిఇఒ గ్రేస్ నిర్మల హాజరయ్యారు. యువత మత్తు పదార్థాలకు బానిసై విచక్షణ కోల్పోతూ తప్పుడు మార్గంలో పయనిస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మత్తు పదార్థాలు సరఫరా చేసే వారు, అలాంటి వాటిని ప్రోత్సహించేవారు శిక్షార్హుల వుతారని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్ నరసింహ, నాగరాజు, ప్రేమకుమార్, అశోక్, పాపన రాజశేఖర్, మాల కొండయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక ఉత్తిదే

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కూటమి ప్రభుత్వ పాలనలో ఇసుక బంగారమైందని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం ఉత్తదే అన్నారు. కొండ నాలుకకు మందు వేస్తే అసలు నాలుక ఊడి పోయినట్లు కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం తయారైందని ఎద్దేవా చేశారు. సీనరేజి ఛార్జీలు, జీఎస్టీ, లోడింగ్ ఖర్చులు, రవాణా ఛార్జీలు అన్ని కలిపి తడిసిమోపెడు అవుతున్నట్లు వివరించారు. గతంలో ట్రాక్టర్ ఇసుక రూ.3వేలకు దొరికేదని, ప్రస్తుతం రూ.5వేలు అవుతోందన్నారు. గతంలో లారీ ఇసుక రూ.12వేలు ఉండగా.. ఇప్పుడు రూ.15 వేలు అయిందన్నారు. నేతి బీర కాయలో నెయ్యి ఉండదన్నట్లు ప్రభుత్వ ఉచిత ఇసుక పాలసీలో ఉచితం ఉండదని విమర్శించారు. గోరుచుట్టు మీద రోకటి పోటు అన్నట్లుగా ఓ వైపు ధర పెరగడంతోపాటు మరో వైపు సామాన్య వినియోగదారులకు ఇసుక అందుబాటులో లేదని విమర్శించారు. ఇసుక ధర పెరగడంతో నిర్మాణ రంగం స్థంభించిపోయిందన్నారు. సిమెంట్, కడ్డీల వ్యాపారాలు దెబ్బతిన్నట్లు తెలిపారు. పనులు లేక కూలీలు, వలస కూలీలు లబోదిబోమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఇసుకను వినియోగదారులకు సరసమైన ధరకు అందుబాటులో దొరికేలా చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

శ్రీకృష్ణాలయంలో రామచంద్ర యాదవ్

శ్రీకృష్ణాలయ అభివృద్ధికి కృషి చేస్తా

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల శ్రీకృష్ణాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాని బిసిఐ పార్టీ అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త బోడె రామచంద్ర యాదవ్ తెలిపారు. పట్టణంలోని శ్రీకృష్ణాలయంలో బుధవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఆలయంలో ప్రత్యేక పూజలతో రామచంద్ర యాదవ్‌ను సన్మానించారు. అనంతరం రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణాలయం ఎంతో వైభవంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఈ ఆలయ అభివృద్ధికి తన వంతు భాగస్వామి అవుతానని రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఆలయ ధర్మకర్త ధరణి రమణ మాట్లాడుతూ రామచంద్ర యాదవ్ నిత్యం బిజీగా ఉండే వ్యక్తి అయినప్పటికీ శ్రీకృష్ణాలయాన్ని సందర్శించడం, అభివృద్ధికి రూ.10 లక్షలు విరాళం ఇచ్చారన్నారు. ఈ స్థలం రావడానికి ముఖ్య కారకులైన వైఎస్ వివేకానందరెడ్డి ఎప్పుడూ మన మదిలో ఉండాలని, ఆలయం ఉన్నంతవరకు ఆయన మన మధ్యలో తప్పక ఉండాలని ధరణి రమణ పేర్కొన్నారు.

విద్యార్థులు వివేకానందుడి బాటలో నడవాలి

ప్రజాశక్తి - చాపాడు

విద్యార్థులు స్వామి వివేకానందుడి బాటలో నడవాలని వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని అన్నవరం హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులు-వివేకానందుడి జీవితం మీద చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, ప్రణాళికాబద్ధంగా సమయాన్ని దుర్వినియోగం చేసుకోకుండా చదవాలన్నారు. సమస్యలకు భయపడకుండా ధైర్యంగా, మానసికంగా బలంగా ఉండాలని సూచించారు. చిన్ననాటి నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. అనంతరం పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు స్వామి వివేకా నందుడి సాహిత్యాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా దేవి, ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధి టి.వెంకట సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

సింహాద్రిపురం : మండలస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలను గురువారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ ఓబులేసు, ఎంఇఒ-2 శారద తెలిపారు. ఆ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలను గురిజాల జడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. ఎస్‌జిఎఫ్ అండర్-14,17 విభాగాల్లో బాల బాలికలకు పోటీలు, ఎంపికలు నిర్వహిస్తామన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగ, చదరంగం, అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయన్నారు.

IN THE COURT OF THE HONOURABLE I ADDITIONAL DISTRICT JUDGE, KADAPA

G.O.P.No.44/2024

1. Smt. Moghal Ayesha Begum, wife of Late Moghal Ahmmad Ali Baig, aged 36 Years,
2. Moghal Misbha Begum, daughter of Late Moghal Ahmmad Ali Baig, aged 15 years,
3. Moghal Ayan Baig, son of late Moghal Ahammad Ali Baig, aged 13 years, Petitioners No.2 and 3 are minors, represented by their mother and natural guardian 1st petitioner, presently residing at Door No.8/12, Chilakalabavi Street, Kadapa City, YSR Kadapa District.

...Petitioners

Vs

Nil. **...Respondent**

GENERAL NOTICE

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా ఇందు మొదటి పిటీషనరు అయిన Moghal Ayesha Begum మరియు మైనరు పిటీషనర్లు అయినటువంటి 2వ పిటీషనరు Moghal Misbha Begum (15 yrs) మరియు 3వ పిటీషనరు Moghal Ayan Baig(13 yrs) వీరు ఇరువురు మొదటి పిటీషనరు యొక్క సంతానము. మొదటి పిటీషనరు యొక్క భర్త అయినటువంటి Moghal AhmmadAli Beig S/o Gaffar Baig ఈయన 14.8.2023వ తేదీన మరణించారు. తన భర్త యొక్క EPF Employees Provident Fund డబ్బును తన మైనరు పిల్లల చదువు కొరకు మరియు ఇతర అవసరములకు Claim చేసియున్నారు. ఇందుకు గాను తనను గార్డియన్‌గా నియమించుటకు ఈ G.O.P.No. 44/2024ను దాఖలా చేసియున్నారు. ఈ సదరు G.O.P.No.03-10-2024వ తేదీన వాయిదా వున్నది. కావున ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో హాజరై ఎవరికైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపు కొనవలెను. లేనిచో రాజశ్రీ కోర్టు వారు ఎవరికి ఎటువంటి ఆక్షేపణలు లేవు అని తీర్మానించి తగువైన ఉత్తర్వులు జారీ చేస్తారని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటన.

//By Order of the Court//

S.S.D.RAMA SWAMY, L.L.M.,
Advocate, Kadapa.
Cell: 9849410091.